మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## సీఎం కేసీఆర్ పర్యటనకు ఏర్పాట్లు సిద్ధం చేయాలి...

### సీఎం కేసీఆర్ పర్యటన సన్నాహక సమావేశం:ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 28 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన టౌన్ మరియు అన్ని మండలా క్లస్టర్ ఇన్‌చార్జిలతో కలిసి జూన్ 6న జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాన్ని, జిల్లా ఎస్పీ కార్యాలయం, మెడికల్ కళాశాల, బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. 2016 దసరా రోజున నాగర్‌కర్నూల్ జిల్లాగా ఏర్పడిందన్నారు. జిల్లా ప్రజల దశాబ్దాల అకాంక్షను సీఎం కేసీఆర్ సాకారం చేశారని పేర్కొన్నారు. గతంలో తాను ఇచ్చిన జిల్లా అవిర్భావం హామీని అమలు చేసి కలెక్టరేట్ సముదాయ ప్రారంభానికి సీఎం రావడం సంతోషకరమన్నారు. సీఎం రాక సందర్భంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి సీఎం కేసీఆర్‌కు ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలుపాలన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి సీఎం కేసీఆర్ మన నాగర్‌కర్నూల్ వస్తున్నందుకు ప్రజలందరు ఆయనకు ఘనంగా స్వాగతం పలికేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో టౌన్, మండలాల క్లస్టర్ ఇన్‌చార్జిలు తదితరులు ఉన్నారు.

## బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

**కోయిల్‌కొండ,మే 28 ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని మల్కాపూర్, కానాయిపల్లి, చంద్రాస్‌పల్లి, ఖాజీపూర్, అంకిళ్ల తదితర గ్రామాలలో కోట్లాది రూపాయలతో పలు రకాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమం లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాలలో అన్నివసతులు సమకూరే విధంగా ప్రభుత్వ కార్యాలయాలను నెలకొల్పడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామీణ ప్రాంతాలకు బిటి రోడ్లు మంజూరు చేయడం జరి గిందన్నారు. మండలంలో మట్టి రోడ్లు కనబడకుండా ప్రతి గ్రామానికి బిటి రోడ్డు వేయడం జరిగింద న్నారు. కార్యక్రమంలో నారాయణపేట బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే సోద రుడు ఎస్.రవిందర్‌రెడ్డి,ఎంపిపి శశికళ,జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి,మండల టిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షు లు,కోయిల్‌కొండ సర్పంచ్ బి.కృష్ణ, మండల సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి బి. కృష్ణ, జిల్లా రైతు సమన్వయ కమిటి శ్రీనివాస్‌రెడ్డి, మల్కాపూర్ ఎంపిటిసి సునిత రాజేందర్‌రెడ్డి, కనకా యపల్లి సర్పంచ్ సత్యమ్మ నాగయ్య, ఖాజీపూర్ సర్పంచ్ కల్పనా బచ్చిరెడ్డి, చంద్రాస్‌పల్లి సర్పంచ్ గోపాల్,అంకిళ్ల సర్పంచ్ రజిత రవిందర్‌రెడ్డి,సూరారం సర్పంచ్ కర్ణాకర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్‌పార్టీ యువజన విభాగం అధ్యక్షులు లక్కి,లక్ష్మినారాయణగౌడ్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

## మెగా రక్తదాన శిబిరానికి అశేష స్పందన..

### రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అబ్రహాం

**అయిజ,మే 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సంకాపురం గ్రామంలో ఆదివారం సంకపురం రాముడు ఆధ్వర్యంలో ఉత్తనూరు తిరుమల్‌రెడ్డి 59వ జయంతి సందర్భంగా తలపెట్టిన మెగా రక్తదాన శిబిరానికి అశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా. అబ్రహాం చేతుల మీదుగా మెగా రక్తదాన శిబిరం ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే తనయుడు విఎం డా. అజయ్, నిర్వాహకులు సంకపురం రాముడు రక్తం డొనేట్ చేసి ప్రారంభించారు. అనంతరం పరిసర గ్రామాలు, అయిజ పట్టణం నుండి నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు అధిక సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు. సుమారు 650 యూనిట్లకు పైగా రక్తసేకరణ జరగడంతో ఇండియన్ రెడ్‌క్రాస్ మహబూబ్‌నగర్ గద్వాల జిల్లా ఛైర్మన్లు నటరాజ్, రమేష్, జిల్లా ఈసి మెంబర్ భాష, డిస్ట్రిక్ వైస్ ఛైర్మన్ ఎండి తాహెర్‌లతో పాటు మండల ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అయిజ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.




రక్తదానం చేస్తున్న యువకులు

## పాలమూరు విశ్వవిద్యాలయానికి సురవరం పేరు..!

### సురవరం, యోగి వేమన, రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 28 ప్రభాతవార్త:** పాలమూరు విశ్వ విద్యాలయానికి తెలంగాణ వైతాళికుడు, సంఘ సంస్కర్త, మహనీయుడు, మనజిల్లా వాసి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని సీఎం కెసిఆర్ దృష్టికి తీసుకుపోతామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. పాలమూరు రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక బండమీదపల్లిలో ఉన్న రెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లో ప్రతిష్టించిన సురవర ప్రతాపరెడ్డి, యోగి వేమన, రాజ బహదూర్ వెంకట్రామరెడ్డి విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి రోజు ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని మంత్రి తెలిపారు. సురవరం లాంటి గొప్ప వ్యక్తులు ఎన్నడూ తమకులాల కోసం మాత్రమే పని చేయలేదని, సమాజం మొత్తాన్ని తమ కుటుంబంగా భావించి తమ ఆస్తులను త్యాగం చేసిన మహనీయులన్నారు. తెలంగాణలో కవులే లేరంటే చెంపపెట్టు సమాధానం ఇచ్చి గోల్కొండ పత్రిక ద్వారా ప్రజలను చైతన్యం చేసిన గొప్పవ్యక్తి సురవరం అని అన్నారు. మన జిల్లాకు చెందిన అంతటి గొప్ప వ్యక్తి పేరును పాలమూరు యూనివర్సిటికి పెట్టేందుకు తక్షణమే సీఎం కెసిఆర్ దృష్టికి తీసుకుపోతామన్నారు. సురవరం స్ఫూర్తిగా జిల్లాను అభివృద్ధి చేయడం, ప్రజలకు సేవ చేయడం ధ్యేయంగా పని చేస్తున్నామని మంత్రి తెలిపారు. మనిషిలో అహంకారం పోవాలి స్వార్థం ఉండకూడదని విశ్వ మానవులంతా తమ కుటుంబం అని చాటిచెప్పిన మహనీయుడు యోగివేమన అని తెలిపారు. రెడ్డి హాస్టల్ ఏర్పాటు చేసిన పేద విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించేందుకు రాజ బహదూర్ వెంకట్రామారెడ్డి చేసిన కృషి ఎప్పటికి మర్చిపోలేనిదన్నారు.ఒకప్పుడు ఎకరా భూమి 10 లక్షలు కూడా విలువ చేయని భూములు.. నేడు 10 కోట్లకు పైగా ధర పలుకుతున్నాయన్నారు. అమర్‌రాజా పరిశ్రమతో పాటు త్వరలో రెండు పెద్ద కంపెనీలు వస్తున్నాయని రాబోయే ఐదేళ్లలో కనీసం 30 వేల ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మహబూబ్‌నగర్ రాజ బహదూర్ వెంకట రామారెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లో పలు అభివృద్ధి పనుల కోసం రూ. 30 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. శంషాబాద్ విమానాశ్రయం వద్ద రెడ్డి హాస్టల్ కోసం సుమారు రూ 1000కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని తెలంగాణ ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు కోసం తమ వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సురవరం కుటుంబ సభ్యులను మంత్రి సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కెసి నరసింహులు, మాజీ ఎంపి జితెందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి, రెడ్డి సేవా సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి పోతుల రాఘవరెడ్డి, కోశాధికారి వేపూరు రాజేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ధనుంజయరెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లు నరసింహారెడ్డి, కోశాధికారి పరమేశ్వర్‌రెడ్డి, కవి ఎల్లూరు శివారెడ్డి, ప్రముఖ న్యాయవాది మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సురవరం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే

**వీపనగండ్ల,మే28,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ దేశం రాముడుని పరామర్శించారు. ఉప సర్పంచ్ భార్య అనారోగ్యంతో గురువారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం ఇచ్చారు. అదే విధంగా మాజీ గ్రామ ఉప సర్పంచ్ సిహెచ్ రాముడు యొక్క ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని ధైర్యమిచ్చారు.ఈ కార్యకక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, ముంత మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ ఉప సర్పంచ్ రాముడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బీరం

## జిల్లా వెనుకబాటుకు కాంగ్రెస్ పాలకులే కారణం..

- సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీడు భూములకు సాగునీరు
- దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు
- కందూరు ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న దేవరకద్ర ఎమ్మెల్యే ఆల



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**అడ్డాకుల,మే28,ప్రభాతవార్త:** పాలమూరు జిల్లా వెనుకబాటుతనానికి గత కాంగ్రెస్ పాలకులు కారణమని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం అడ్డాకుల మండల పరిధిలోని కందూరు స్టేజీ దగ్గర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి మంజుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మండలంలోని దాదాపు అన్ని గ్రామాల నుండి వందలాదిగా బీఆర్ఎస్ కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ... 60 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని, దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పాలకులు వలసల జిల్లా అయిన పాలమూరును పూర్తిగా నిర్లక్ష్యం చేశారని వారన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో ఏర్పడిన తెలంగాణలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ ముందుచూపుతో తెలంగాణ రాష్ట్రంలోని బీడు భూములకు సాగునీరు అందించి పాడి పంటలతో రాష్ట్రాన్ని కళకళలాడేలా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వారు పేర్కొన్నారు. కరెంటు కష్టాలు తొలగిపోయి 24 గంటల ఉచిత విద్యుత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎంతో ఆనందంగా వ్యవసాయం చేస్తున్నారని అన్నారు. రైతులకు రైతుబంధు, రైతుభీమా, కొనుగోలు కేంద్రాలు, వృద్దులు, వితంతువులకు ఆసరా పెన్షన్లు, పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ , గర్భిణీ బాలింతలకు పౌష్టికాహారం, కేసీఆర్ కిట్‌లతో దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ సాయిచందు, జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి, పెద్దమునగల్‌చేడ్ సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీపీ నాగార్జున రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ , మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ బాలరాజు, రైతుబంధు అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఖాజా గోరి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు జయన్న గౌడ్, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు రంగన్న గౌడ్, సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన కార్యకర్తలకు భోజనాలు వడ్డిస్తున్న ఎమ్మెల్యే ఆల దంపతులు



ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన కార్యకర్తలకు భోజనాలు వడ్డిస్తున్న ఎమ్మెల్యే ఆల దంపతులు

## హామీలు నేరవేర్చడంలో బీఆర్ఎస్ విఫలం....

- గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి...
- రానుంది కాంగ్రెస్ ప్రభుత్వమే..
- కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి...
- డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, మే 28 ప్రభాతవార్త:** గత ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టి మోసం చేసి గద్దెనెక్కేందుకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆరోపించారు. దళిత సీఎం, దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం వంటి పలు హామీలను నేరవేర్చకుండా వాటిని తుంగలో తొక్కి మళ్లి గద్దెనెక్కేందుకు ఊరూరా మాయమాటలు చెప్పి ప్రలోభాలకు గురి చేసేందుకు పాల్పడుతున్నారని, బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న జిమ్మిక్కులను ఎండగట్టేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు సైనికుల్లా పనిచేసి బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అవినీతి, అక్రమాలను ప్రజలకు తెలియజేయాలని వంశీ కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండలంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరై ప్రసంగించారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసినటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. వరంగల్ డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌లోని విషయాలను ఇంటింటికి తెలియజేస్తూ ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, పాలకులకు ఎన్నికలు రాగానే అభివృద్ధి సంక్షేమ పథకాలు గుర్తుకొచ్చి గ్రామాల్లో పర్యటిస్తూ... మేముంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని సూచిస్తూ మరోసారి మోసం చేయడానికి వస్తున్నారని, అలాంటి నాయకులతో జాగ్రత్తగా ఉండి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అచ్చంపేట, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి ప్రజలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు ఇవ్వడంలో ముందు వరుసలో ఉందని, హామీలను నేరవేర్చడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలను, రాష్ట్రాన్ని నట్టేట ముంచుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామలింగయ్య, సర్పంచ్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

## అవినీతి ప్రభుత్వాన్ని ఇంటికి... సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి.పద్మజారెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అవినీతి, అక్రమాల బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి తోలేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి.పద్మజారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టణ కమిటి కార్యవర్గ సమావేశానికి ఆమె ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 9 ఏళ్ల పాలనలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని తెలంగాణ యావత్ సమాజం ఎదురుచూస్తుందన్నారు. ఈ సమయంలో రానున్న ఎన్నికల్లో విజయం సాధించే దిశగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు కంకణబద్ధులై పని చేయాలన్నారు. స్థానికంగా తమ తమ వార్డులలో సమస్యలపై పోరాటం చేయాలని ప్రజలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పేపర్లలో, సోషల్ మీడియాలలో కనిపించినంత మాత్రాన మనం గెలుస్తామనుకుంటే తమను తాము మోసం చేసు కున్నట్లేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించినప్పుడే పార్టీకి ప్రయోజనం ఉంటుందని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను గుర్తించి పట్టించుకున్నప్పుడే ప్రజల నాయకుడిగా గుర్తిస్తారని కార్యకర్తలు గుర్తుంచుకోవాలని ఆమె సూచించారు. అనంతరం పట్టణ కార్యవర్గంలోని ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు నియామక పత్రాలను ఆమె అందజేశారు. పట్టణ ఉపాధ్యక్షులుగా శేఖర్‌గౌడ్, అశోక్, వై.రాణీలను నియమించగా ప్రధాన కార్యదర్శి దోమ లక్ష్మినారాయణ, శ్రీశైలం యాదవ్, అరవింద్‌గౌడ్‌లను నియమించారు. వెంకటేష్, సతీష్, రవికుమార్‌లను నియమించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వీరబ్రహ్మాచారి, బిజెపి సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కోశాధ్యక్షులు పాండురంగారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అచ్చుగట్ల అంజయ్య, పట్టణ కమిటి అధ్యక్షులు నారాయణ యాదవ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పద్మజారెడ్డి

## మీ కోసం మీ ఎమ్మెల్యే ..

### రంగవరం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



పల్లెనిద్రలో భాగంగా ప్రజల నుండి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

**వీపనగండ్ల ,మే28,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండలం రంగవరం గ్రామంలో శనివారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఉదయం మీ కోసం మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి గ్రామ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ఒక కుటుంబ సభ్యుడిగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తు వారి కష్ట సుఖాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులను ఎమ్మెల్యే పరామర్శించి చికిత్స చేయించుకున్న వారు సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో రేషన్ షాప్ లేనందున గోపాల్‌దిన్నె గ్రామానికి వెళ్లి తీసుకోవాల్సి వస్తుందని గ్రామస్తులు ఎమ్మెల్యేతో విన్నవించగా వెంటనే స్పందించి గ్రామంలో వచ్చే నెల నుండి రేషన్ అందజేయాలని జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో కోరారు. గ్రామ అభివృద్ధికి నూతనంగా సీసీ రోడ్లు ఫార్మేషన్ రోడ్డు మంజూరు చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ కమలేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## సమగ్రాభివృద్ధికి బాటలు వేసిన దార్శనికుడు ఎన్‌టీఆర్

-టీడీపీ మండల అధ్యక్షుడు ఆదిహన్మంత్‌రెడ్డి

-దేవరకద్రలో ఘనంగా ఎన్‌టీఆర్ శతజయంతీ వేడుకలు

**దేవరకద్ర,మే28 ప్రభాతవార్త:** ప్రజల సమగ్రాభివృద్ధికి బాటలు వేసిన దార్శనికుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు (ఎన్‌టీఆర్) అని దేవరకద్ర మండలం టీడీపీ మండల అధ్యక్షుడు బల్సుపల్లి ఆదిహన్మంత్‌రెడ్డి అన్నారు.ఆయన సంక్షేమానికి నిలువెత్తు రూపమని అన్నారు.దేవరకద్రలో ఆదివారం స్థానిక కొత్త బస్టాండు వద్ద దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శతజయంతీ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదిహన్మంత్‌రెడ్డి ప్రసంగించారు. ఎన్‌టీఆర్ ప్రాజెక్టులకు ప్రాణప్రతిష్ట వేసిన మహనీయుడన్నారు. మండలాలను ఏర్పాటుచేసి పల్లె ముంగిటకు పాలనను తీసుకవచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనకు వేరే ఎవరు సాటి లేరన్నారు.సంక్షేమమే పరమావధిగా భావించి పాలన చేసిన మంచి మనిషి అన్నారు.సాంఘీక అంశాలతో ప్రజల్లో చైతన్యం నింపాలన్నా ఆయనకే సాధ్యమన్నారు. కళామతల్లి ముద్దుబిడ్డగా,రాజకీయ నాయకుడిగా,ప్రజల మనసుల్లో ఎన్‌టీఆర్ చెరగని ముద్రవేశారన్నారు.ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పెద్ద ఎత్తున నినాదాలిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఆదిహన్మంత్‌రెడ్డితో పాటు పార్టీ పట్టణ అధ్యక్షుడు కుర్వరవి,మండల నాయకులు హన్మంత్‌రెడ్డి,రాములు,మహేందర్,నాగరాజు,చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.



దేవరకద్రలో ఎన్‌టీఆర్‌కు నివాళి అర్పిస్తున్న నాయకులు

## కల్వకుర్తిపై కమలం వికసించాలి...

**కల్వకుర్తి, మే 28 ప్రభాతవార్త:**కల్వకుర్తి నియోజకవర్గంలో కమలం వికసించాలని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ సత్తా చూపించాలని కల్వకుర్తి నియోజకవర్గ కన్వీనర్ యెన్నం శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణ బీజేపీ కార్యవర్గ సమావేశాన్ని పట్టణ అధ్యక్షులు బోడ నర్సింహ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి నియోజకవర్గ కన్వీనర్ యెన్నం శేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా కార్యకర్తల నుద్దేశించి మాట్లాడారు. కల్వకుర్తిలో కొత్త ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి వచ్చే సార్వత్రిక ఎన్నికలకు బీజేపీ ఓటు బ్యాంకును పెంచుటకు కార్యకర్తలు, నాయకులు సిద్దం కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేయాలన్నారు. రాబోవు రోజుల్లో చేపట్టే పార్టీ కార్యక్రమాలను కార్యకర్తలకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ నీరుకంటి మంజుల రాఘవేందర్‌గౌడ్, సీనియర్ నాయకులు మొగిలి దుర్గప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ల శేఖర్‌రెడ్డి, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు కొండ్రెడ్డి ఇందిర, పాలకుర్ల రవిగౌడ్, పెద్దారి విజయ్, అభిలాష్‌రెడ్డి, పర్వతాలు, నరేష్‌గౌడ్, శ్రీధర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు శేఖర్‌రెడ్డి, లక్ష్మినరసింహ తదితరులు ఉన్నారు.




## మల్దకల్ దేవాలయంలో నటరాజ్ పూజలు

**మల్దకల్, మే 28 ప్రభాతవార్త :** మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ లయన్ నటరాజ్ సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు దేవాలయ వ్యవస్థాపక వంశీయులు పట్వారి ప్రహ్లాదరావు, అర్చకులు రవి ఘనంగా స్వాగతం పలికి స్వామివారికి అర్చనలు చేయించారు. అనంతరం మల్దకల్ దేవాలయ చరిత్రను లయన్ నటరాజ్‌కు వివరించారు. ఈసందర్భంగా స్వామివారి శేషవస్త్రం, జ్ఞాపికతో ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గద్వాల రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ రమేష్,సభ్యులు అక్బర్‌భాషా తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి...

**-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**

**వెల్దండ, మే 28 ప్రభాతవార్త:**నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వెల్దండ మండల పరిధిలోని సిలోనిబావితాండ, పోచమ్మబావి తాండల్లో ఆదివారం చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి పర్యటించారు. రాఘవేందర్‌రెడ్డికి గిరిజనులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్బంగా తాండాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిలొనిబావి తాండలోని మున్నసాత్ దేవాలయానికి గ్రిల్స్, ఆవరణలో సీసీ బెడ్, ఆర్ఓ వాటర్ ప్లాంట్, యువకులకు క్రికెట్ కిట్, పోచమ్మ గడ్డ దేవాలయంలో హనుమాన్ దేవాలయాభివృద్ధి, యువకులకు క్రికెట్ అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలు అనతి కాలంలోనే ఒక సోదరుడిగా, ఒక బిడ్డగా ఆదరించడాన్ని జీవితంలో మరిచిపోనని, వారు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మంగ్లీతాక్యానాయక్, మాజీ సర్పంచ్ మణిపాల్, వార్డు సభ్యులు మోత్య, రమేష్, లచ్చిరాం, లాలు, సురేష్, లక్ష్మిపతి, రఘు, లక్ష్మణ్, శారద, రవి, కిషాన్, తుకారం, గోపాల్, మోహన్‌తో పాటు తదితరులు ఉన్నారు.



## రెండో విడత గొర్రెల పంపిణీ చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

**గద్వాల ప్రతినిధి, మే 28 ప్రభాతవార్త :** అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జల్లపురం వెంకటేష్ ఆధ్వర్యంలో అలంపూర్ నియోజకవర్గ మాదాసి కురువ సంఘం నాయకులు, ఎమ్మెల్యే డా.వీఎం అబ్రహాంని మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామాల మాదాసి కురువలకు రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని అన్ని యూనిట్లు ఒకేసారి పంపిణీ చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పకుండా సీఎం కెసిఆర్‌తో, సంబంధిత మంత్రితో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న వివిధ గ్రామాల సంఘాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే సురవరం ప్రతాపరెడ్డి జయంతి వేడుకలు

**వనపర్తి టౌన్,మే28,ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గ ప్రథమ శాసనసభ్యులు, మాజీ ఎమ్మెల్యే సురవరం ప్రతారెడ్డి జయంతిని పురస్కరించుకుని వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే కార్యాలయం పక్కన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి స్థాపించిన ప్రతారెడ్డి విగ్రహానికి జిల్లా ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు సురవరం ప్రతాపరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు బొలెమోని లక్ష్మయ్య,మున్సిపల్ చైర్మన్ , బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వనపర్తి పట్టణ రాజకీయ విశ్లేషకులు ప్రకాష్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి , వీరయ్య, బైరోజు చంద్రశేఖర్, కౌన్సిలర్ లక్ష్మినారాయణ, ఉంగ్లం తిరుమల్, నాగన్న, శివ గౌడ్, నందిమల్ల శ్యామ్, ఆరిఫ్, బీచుపల్లి యాదవ్, స్టార్ రహీం, చిట్యాల రాము, ఉస్మాన్, నరసింహ, జోయబ్, కావలి మధులత, గులాం ఖాదర్ ఖాన్, వజ్రాల రమేష్ , తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

**- ముదిరాజుల సంఘం మండల అధ్యక్షుడు అనమోని కృష్ణయ్య**

**జల్లాఘణపురం,మే28,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో త్వరలో నిర్వహించే జిల్లా స్థాయి ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనాన్ని స్థానిక మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజుల గ్రామ నాయకులు, సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ముదిరాజుల సంఘం మండల అధ్యక్షుడు అనమోని కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఘణపూర్ మండల పరిధిలోని గట్టుకాడిపల్లి ముదిరాజుల గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా అనమోని కృష్ణయ్య మాట్లాడుతూ... ఆదివారం గట్టుకాడిపల్లి, ఆగారం, కమలొద్దిన్‌పూర్ గ్రామాలలో ముదిరాజ్ గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని, ముదిరాజుల అభ్యున్నతికై మా హక్కులపై పోరాడతామని అన్నారు. ఘణపురం మండల కేంద్రంలో త్వరలో ముదిరాజుల ముద్దుబి డ్డ పండుగల విగ్రహం ఏర్పాటు చేస్తామని అన్నారు. విగ్రహ ఏర్పాటుకు మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజులు రాజకీయ నాయకులు మేధావులు అందరూ సహాయ సహకారాలు అందిస్తా రని కోరారు. త్వరలో జిల్లాలోని 14 మండలాల ముదిరాజులతో ఆత్మీయ సమ్మేళనం జిల్లా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ జిల్లా డైరెక్టర్ గొడుగు సత్యం, నాయకులు సాయిలు, గోనెల శ్రీనివాసులు, గోనెల రాంచందర్, గట్టుకాడిపల్లి సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, కమలొద్దిన్‌పూ లక్ష్మణ్, గోపాల్ మధు, తదితరులు పాల్గొన్నారు.



# మన్యంకొండలో తిరుచ్చిసేవపై ఊరేగిన వెంకటేశ్వరస్వామివారు

### - అలంకరణలో శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి దర్శనం

**దేవరకద్ర,మే 28 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్బంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవి భూదేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహించారు. పురోహితుల వేదమంత్రాలు,భక్తుల హరినామశ్మరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్బంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు.అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిధ పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..**

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్బంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూదేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్తకోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్బంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


అలంకరణలో శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారు


మన్యంకొండలో తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు

## ఎబివిపి ఆధ్వర్యంలో వీరసావర్కర్ 140వ జయంతి వేడుకలు

### దేశంకోసం సర్వస్వం త్యాగం చేసిన మహనీయుడు వీరసావర్కర్ :ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్

**మక్తల్, మే 28 ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర్య సమరయోధుడు తన రచనలతో సైతం బ్రిటిష్ వారిని గడగడలాడించిన గొప్ప రచయిత, సాహితీవేత్త ఎందరికో ఉద్యమస్ఫూర్తి ప్రధాత వినాయక దామోదర వీర సావర్కర్ 140వ జయంతి సందర్బంగా ఎబివిపి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చౌరస్తాలో వీరసావర్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వీర సావర్కర్ గురించి కిసాన్‌సంఘ్ నాయకులు కావలి వెంకటేష్ మాట్లాడుతూ దేశంకోసం, దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వం త్యాగంచేసిన గొప్ప త్యాగశీలి సావర్కర్ అని స్వార్థం తప్ప త్యాగభావనలేని నేటి యువతరానికి సావర్కర్ జీవితం ఆదర్శమని అన్నారు. ఒక కుటుంబంలోని ముగ్గురు సోదరులు దేశంకోసం కుటుంబాన్ని, ఆస్తిని,ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యాగం చేసారని వారి ఆశయ సాధనకోసం ప్రతి భారతీయుడు కృషి చేయాలని అన్నారు. 1857 ప్రథమ స్వా తంత్ర్య సంగ్రామంగా యావత్ భారతదేశానికి పరిచయం చేసి ప్రతిఒక్క భారతీయుడిలో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిన ఘనత సావర్క ర్‌కు దక్కుతుందని అన్నారు. ఆ కాలంలోనే అంటరానితనాన్ని ఎదిరించి హిందూ సమాజ సంఘటన కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం రెండు యావజ్జీవ శిక్షలు విధించబడిన ఒకేఒక్క ధీరుడు సావర్కర్ అని తెలిపారు. దేశంకోసం ఎంతో చేసిన సావర్కర్ జయంతి సందర్బంగా దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నూతన పార్లమెంట్ భవనాన్ని ఆవిష్కరించడం ఆనందదా యకమని అన్నారు దేశంకోసం పోరాడిన ఇలాంటి మహాయోధులను నిరంతరం స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకోసం కృషి చేయాల ని అన్నారు. కార్యక్రమంలో ఎబివిపి నాయకులు వంశీ, శరణ్, వినయ్,నిచల్, కిసాన్‌సంఘ్ నాయకులు కావలి వెంకటేష్, ప్రతాప్‌రెడ్డి, చిట్యాల ఆంజనేయులు, కొండా విజయ్‌కుమార్, రమేష్, మహేష్‌సాగర్, విజయకృష్ణ, మంజునాథ్, ఇతర హిందూ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఎబివిపి నాయకులు

## ఎల్లికట్ట గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ మార్నింగ్ వాక్...


గ్రామస్తుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి


కుర్మిద్ద నుంచి కల్వకుర్తికి మెటల్ రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**కల్వకుర్తి, మే 28 ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామంలో ఉదయం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి గ్రామంలో పర్యటించి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి కుటుంబాలకు అండగా ఉంటానని భరోసానిచ్చారు. అదే విధంగా కుర్మిద్ద నుంచి కల్వకుర్తి పట్టణానికి వెళ్లే మట్టి రోడ్డు పూర్తిగా దెబ్బతిందని, మట్టి రోడ్డును మరమ్మత్తులు చేయాలని కుర్మిద్ద గ్రామస్తులు కోరిన కోరిక మేరకు... కుర్మిద్ద నుంచి కల్వకుర్తికి ఉన్న మట్టిరోడ్డును మరమ్మత్తు చేసేందుకు చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. త్వరలోనే మెటల్ రోడ్డు నిర్మాణం పూర్తవుతుందని, కల్వకుర్తికి వెళ్లే ప్రజలకు ఈ రోడ్డు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య, గ్రామస్తులు హాజీపాషా, బాల్‌రెడ్డి, యాదమ్మ, వెంకటయ్య, ముత్తయ్య, కేశవులు, పెంటయ్య, కృష్ణయ్య, శేఖర్ ముదిరాజ్, కృష్ణారెడ్డి, శివ, శ్రీకాంత్‌చారి, యాదయ్యగౌడ్, బాలస్వామి, అంజి, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## నల్లమల్ల ప్రజల సమస్యల పరిష్కారానికై పనిచేస్తాం...

### - బీజేపీ నియోజకవర్గ నాయకులు శ్రీకాంత్ భీమా

**అచ్చంపేట, మే 28 ప్రభాతవార్త:**వెనుకబడిన ప్రాంతం నల్లమల్లలో జీవిస్తున్న బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికై కృషిచేస్తూ ప్రజలకు అండగా ఉండి ఈ ప్రాంత అభివృద్ధికై పనిచేస్తామని అచ్చంపేట బీజేపీ నియోజకవర్గ నాయకులు శ్రీకాంత్ భీమా పేర్కొన్నారు. శనివారం అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూర్ మండలం గోదల్ గ్రామంలో మండల అధ్యక్షులు పెద్దయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి మేడ్చేల్ జిల్లా ఇన్‌చార్జి వేముల నరేందర్‌రావు, అచ్చంపేట బీజేపీ నియోజకవర్గ నాయకులు శ్రీకాంత్ భీమాలు ముఖ్య అతిథిగా హాజరై మహాజంఘ్ సంపర్గ్ అభియాన్ కార్యక్రమాల వివరాలను వివరించారు. మే 30 నుంచి జూన్ 30వ తేదీ వరకు కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. మండలంలోని కార్యకర్తలు బీజేపీ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేసేందుకు కలిసికట్టుగా పనిచేసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనునాయక్, మండల ప్రధాన కార్యదర్శులు రమేష్, రఘుపతి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు రమేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.


మహిళా కార్యకర్తలతో మాట్లాడుతున్న శ్రీకాంత్ భీమా

## వీరప్పయ్యస్వామి దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ లబ్దిదారుల నిరసనదీక్ష

**-త్వరగా షాపింగ్ కాంప్లెక్స్‌పనులు పూర్తి చేయాలని డిమాండ్**

దేవరకద్ర,మే 28 ప్రభాతవార్త: దేవరకద్రలో ఆదివారం స్థానిక శ్రీ ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ లబ్దిదారులు నిరసనదీక్ష చేపట్టారు. వారు ఈ విధంగా నిరసనదీక్ష చేపట్టడం ఇది రెండవసారి.అయితే ఈ సమస్యను ఎవరు పట్టించుకోకపోవడంతో వారు మళ్ళీ నిరసనదీక్ష చేపట్టారు. ఈ సందర్బంగా అసంపూర్తిగా చేపట్టిన దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్‌వద్ద నిర్వహించిన నిరసనదీక్షలో లబ్దిదారులు ప్రసంగించారు.2019లో విధ్యుత్ సబ్‌స్టేషన్ సమపంలోనున్న శ్రీ ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవస్థానానికి సంబందించిన స్థలంలో 54 షాపులు నిర్మిస్తామని 54 కుటుంబాల వారితో ఒక్కొక్కరితో దాదాపు రూ.4లక్షల చొప్పున డిడిలు తీసుకున్నారు.అయితే ఇంతవరకు దాదాపు 4 ఏళ్ళు గడుస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌పనులు పూర్తి చేయలేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు.దీని గురించి ఎవరు కూడ పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు.ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, సంబందిత అధికారులు పట్టించుకొని వెంటనే మా సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా వారు నినాదాలిచ్చారు..దేవుడా నీవే మాకు న్యాయం చేయాలని.. బ్యానర్‌ను ఏర్పాటు చేసి ఈ దీక్ష చేపట్టారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ లబ్దిదారులు,తదితరులు పాల్గొన్నారు.


దేవరకద్రలో నిరసనదీక్ష చేస్తున్న లబ్దిదారులు

## భావ సమైక్య ఆధ్వర్యంలో వీరసవార్కర్ జయంతి

**మక్తల్,మే28 ప్రభాతవార్త :** వీరసావర్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం భావ సమైక్య ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్బంగా కురుమన్న మాట్లాడుతూ సావర్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు గతంలో సహకరించిన వారిని గుర్తుచేస్తూ విగ్రహం ఏకశిల విగ్రహం ఎక్కడా లేదని నారాయణపేటలో మాత్రమే ఉందని మరోసారి గుర్తు చేశారు. కార్యక్రమంలో భావ సమైక్య వేదిక అధ్యక్షులు జి.కురుమన్న, గౌరవ అధ్యక్షులు ఆదిత్య పరాశ్రీస్వామి, కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్‌యాదవ్, నగర కార్యవర్గ సభ్యులు మరాఠీ వెంకటరాములు, అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి, సమైక్య వేదిక సెక్రెటరీ జుట్టు వెంకటేష్, పల్లరఘు, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మిత్ర ఫౌండేషన్ సాయం



**కల్వకుర్తి, మే 28 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణానికి చెందిన చింతోజు నరసింహచారి అనేవ్యక్తి చింతోజు నరసింహచారి ఇటీవల మృతి చెందారు.మృతుడికుటుంబాన్ని మిత్రఫౌండేషన్ చైర్మన్ చంద్ర కాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బృందం సభ్యులతో కలిసి పరామర్శించి ఫౌండేషన్ తరుపున రూ.5వేల ఆర్థికసహాయం అందించారు.మృతుడు నరసింహచారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగ ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిసాయం



**అచ్చంపేట,మే28ప్రభాతవార్త:**వంగూరు మండలంలోని ఉప్పల్‌పహడ్ గ్రామానికి చెందిన అరవింద్ అనే విద్యార్థి గత కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న వంగూరు మండల యూత్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య ఆదివారం పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు.ఈసందర్బంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబమైన మృతుడు అరవింద్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నివేళలా అండగా నిలుస్తుందన్నారు.కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి బాలయ్య,నాయకులు శివాజీ, విజయేందర్, నరేష్ తదితరులు ఉన్నారు.

## శుభకార్యాలలో పాల్గొన్న ప్రశాంత్‌రెడ్డి

**దేవరకద్ర,మే 28 ప్రభాతవార్త:**దేవరకద్రలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాలలో టీపీసీసీ ఆర్గనైజి ంగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్బంగా కృష్ణారెడ్డి కూతురు పుట్టుచీర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అలాగే బాలాజి కూతుర్ల పుట్టుచీర శుభకార్యక్రమంలో కూడ ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి రాఘవేంధర్‌రెడ్డి,మధుసూధన్‌రెడ్డి, నర్వశ్రీను, కేపీఆర్ యూత్ అధ్యక్షుడు రాజు,పడమటి మహేశ్ పాల్గొన్నారు.

## శకపురుషుడి శత జయంతి ఉత్సవాలు...



**కల్వకుర్తి,మే 28 ప్రభాతవార్త:**శకపురుషుడు నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాలను కల్వకుర్తిలో ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి టీడీపీ నియోజకవర్గ నాయకులు బాదేపల్లి రాజుగౌడ్ ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీరంగంతో పాటు రాజకీయ రంగాల్లో రాణించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ఎంతో మంది ఆదర్శంగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. నందమూరి శత జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.కార్యక్రమంలో టీడీపీ మండలఅధ్యక్షులు దాదమోని బ్రహ్మం,నాయకులు తదితరులు ఉన్నారు.

## ఉప్పొంగిన వృద్ధురాలి అభిమానం..

**ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద మామిడి పండు పెట్టి నివాళి**

**దేవరకద్ర,మే 28 ప్రభాతవార్త:**దేవరకద్రలో ఆదివారం ఓ వృద్ధురాలి అభిమానం ఉప్పొంగింది.దేవరకద్రలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు (ఎన్‌టీఆర్)శత జయంతి వేడుకల సందర్బంగా స్థానిక కొత్త బస్టాండు వద్దనున్న ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద మామిడి పండ్లు అమ్ముకొనే ఓ వృద్ధురాలు ఆయనపై ఉన్న అభిమానంతో తన వద్దనున్న మామిడి పండు పెట్టి నివాళులు అర్పించింది.



## బస్వాపూర్‌లో లబ్దిదారులకు డిడి పత్రాల అందజేత

**దేవరకద్ర.మే 28 ప్రభాతవార్త:**దేవరకద్ర మండలం బస్వాపూర్‌లో ఆదివారం గొర్రెలపంపిణీ డిడి పత్రాలను లబ్దిదారులకు అందజేశారు.గొర్రెలపంపిణీ కార్యక్రమంలో భాగంగా వీటిని బీఆర్ఎస్‌మండల మాజీఅధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్ లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హన్మంతు,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నారాయణచారి,మధు,అంజి,వెంకటరాములు, రాజశేఖర్,రామచంధ్రయ్య, శంకరయ్య,రాంకొండ, రామస్వామి, కథలయ్య,మల్లికార్జున్, రాజు,శ్రీను,పాండు,వెంకటేశ్,బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



## శీతలాంబదేవి బొడ్రాయి పున: ప్రతిష్ట ఉత్సవాలు...

**వెల్దండ, మే 28 ప్రభాతవార్త:**మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామంలో శీతలాంబదేవి బొడ్రాయి ఉత్సవాలు గత మూడు రోజులు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా జలాధివాసం, దేవతా మూర్తుల ఊరేగింపు, హోమాలు, ఇతర పూజలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాసరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కాలే లక్ష్మమ్మ వెంకటేష్, ఎంపీటీసీ లక్ష్మమ్మ వెంకటేష్‌లు గోళి శ్రీనివాస్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య పూజల ద్వారా గ్రామాల్లో సుఖ సంతోషాలు వర్ధిల్లుతాయని, ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని కలిగి ఉండాలన్నారు. బొడ్రాయి ప్రతిష్ట వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, సర్పంచ్ గోరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, నాయకులు రమేష్‌గౌడ్, రవిగౌడ్, చందుగౌడ్, తదితరులు ఉన్నారు.


బొడ్రాయి పండుగ వేడుకల్లో గోళి శ్రీనివాస్‌రెడ్డి

## ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఎన్టీఆర్...

**-టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మోపతయ్య**

**అచ్చంపేట,మే28 ప్రభాతవార్త:**ఉమ్మడిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ తారక రామారావు నేటికి తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, ఎన్టీఆర్‌ను దేవుడిలా ఆరాధిస్తున్నారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మోపతయ్య అన్నారు. ఏపీలోని రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్న నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టీడీపీ పార్టీని స్థాపించింది బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసమని, అనాడు బడుగులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని టీడీపీ పార్టీని నెలకొల్పి అండగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నిరంజన్, నాయకులు వెంకటరమణ, కాశన్న, విష్ణు తదితరులు ఉన్నారు.


శత జయంతి ఉత్సవాల్లో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మోపతయ్యతో పాటు టీడీపీ నాయకులు

## కాంగ్రెస్ నాయకులపై దాడులు చేస్తే సహించం...

**వెల్దండ, మే 28 ప్రభాతవార్త:**డిండి-నార్లాపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా గోకారం, చంద్రాయన్‌పల్లి గ్రామాల్లో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులను బీఆర్ఎస్ నాయకులు భయభ్రాంతులకు గురి చేసి దాడులకు పాల్పడటాన్ని సహించమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, చౌదర్‌పల్లి ఎంపీటీసీ మోతిలాల్‌నాయక్ పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డితో కలిసి మోతిలాల్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులను భయభ్రాంతులకు గురి చేయడం హేయమైన చర్య అని, ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలు, నాయకులపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని, ఇలాంటివి మరోసారి పునరావృత్తమైన ఊరుకోబోమని, ప్రతి దాడులకు పాల్పడుతామన్నారు. ప్రజలు మెచ్చుకునే విధంగా పాలన కొనసాగించాలని హితవు పలికారు. కార్యక్రంలో వెంకటయ్యగౌడ్, చంద్రమోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పుల్లయ్య, ఎర్ర శ్రీనుతో పాటు తదితరులు ఉన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు

**గద్వాల ప్రతినిధి,మే 28 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాన్ని జోగులాంబ గద్వాల జిల్లా టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి గంజిపేట రాములు ఆధ్వర్యంలో గద్వాల మండలం శనిగోనిపల్లి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గద్వాల పాత బస్టాండ్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. తారక రామారావు తెలుగు ప్రజలకు కూడు,గూడు,గుడ్డ అని ఎన్నో పథకాలను తెలుగు ప్రజలకు చేయడం జరిగింది. ఆయన చేసిన అనేక పథకాలు కూడా ఇప్పటికి జనాల్లో అభివృద్ధి జరుగుతుంది. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎండి ఇస్మాయిల్, గద్వాల టౌన్ సెక్రెటరీ నర్సింలు, కెటిదొడ్డి మండల అధ్యక్షులు పుల్లయ్యగౌడ్, గద్వాల మండల పార్టీ అధ్యక్షులు వెంకటన్న, పూడూరు వెంకటన్న, అగ్రహారం శివన్న, కేశవ్, అర్జున్, రమేష్, సురేష్, బాలు, రాకేష్, జశ్వంత్, సుమన్, మహేష్, రామాంజనేయులు, అంజి తదితరులు పాల్గొన్నారు.


నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మక్తల్,మే 28 ప్రభాతవార్త :**పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2006,07 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. సంగం బండ రోడ్డులోని ఏఆర్ఎం ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్దులు నేర్పించిన గురువులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులందరు ఆనాటి మధురస్మృతులను నెమరు వేసుకున్నారు. ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకున్నారు. కార్యక్రమంలో గురువులు లింగారెడ్డి, రాఘవేంద్రరావు, రాధా, పద్మావతి, కృష్ణవేణి, పరంధాములు, పూర్వ విద్యార్థులు దంతనూరు శ్రీనివాసులు, రాంరెడ్డి,లాలూ ప్రసాద్, అరవింద్, అర్జున్, దయాకర్, బంగారం, నరసింహ, నవిత, గాయత్రి, జ్యోతి, అనిత, నర్మదా, శ్యామల, చైతన్య, శ్రీవాణి, ఇతర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.


పూర్వ విద్యార్థుల సమ్మేళనం పూర్వ విద్యార్థులు

# శ్రామిక జనజీవన చైతన్యమే కవిత్వం..!

**- రాష్ట్ర అధికార భాష సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి**

**వనపర్తి టౌన్,మే28,ప్రభాతవార్త:** శ్రామిక జన చైతన్యం కోసమే కవిత్వం అని తెలంగాణ రాష్ట్ర అధికార భాష సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి అన్నారు. తెలంగాణ సాహితీ, ప్రజా నాట్యమండలి, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో కవికి పట్టాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు ప్రముఖ సంఘ సంస్కర్త సువరం ప్రతాపరెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి నిర్వాహక కమిటీ ప్రధాన కార్యదర్శి రాజారాం ప్రకాష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార భాష సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కవిత్వం ప్రజల హృదయాలను కదిలిస్తుందని, ప్రజలలో దాగి ఉన్న చైతన్యాన్ని పురికొల్పుతుందని అన్నారు. కష్ట సుఖాల నుండి కవిత్వం ఉట్టిపడుతుందన్నారు. కవిత్వం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఎంతో దోహదపడిందని, సమాజ మార్పు కోసం ఉపయోగపడిందని ఆమె కొనియాడారు. కవులు గాయకులు సమాజాభివృద్ధి కోసం పాటుపడాలని ఆమె పిలుపునిచ్చారు. మానవ సమాజం ఆవిర్భావం నుండి కవులు కళాకారులు సమాజంలో జరుగుతున్న రుగ్మతలకు వ్యతిరేకంగా తమ కళలను విదిల్చాలని అన్నారు. అదే విధంగా ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ, నవ తెలంగాణ న్యూస్ ఎడిటర్ తెలంగాణ ఆర్.రమేష్ మాట్లాడుతూ... ప్రజల కష్టాలు బాధలు కడగండ్లు నుండి పుడతాయని అన్నారు. కవి గాయకులు పాలకపక్షం కాక, ప్రజల పక్షాన పని చేయాలని , సమాజ హితం కోసం పాటుపడాలని, సమాజంలో ఉన్నటువంటి వ్యత్యాసాలకు వ్యతిరేకంగా కులాలు విప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షుడు వల్లభాపురం జనార్ధన్, ఉపాధ్యక్షులు మోహన్ కృష్ణ, సలీమ, సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జబ్బార్, ప్రజా వైద్యశాఖ డాక్టర్ మురళీధర్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం 80 మంది కవులు పాల్గొని తమ కవితలు వినిపించారు. డాక్టర్ మురళీధర్‌తో పాటు పరీక్షల కమిషనర్ జీఎంఎం మధుకర్, వనపర్తి ఎంఈవో శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్ కుమార్ యాదవ్, నరేందర్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస కమిటీ గౌరవ అధ్యక్షుడు గంధం నాగరాజు, అధ్యక్షుడు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి రాజారాం ప్రకాష్, చీర్ల నాగేంద్రం, కార్యదర్శులు కాకం ఆంజనేయులు, గూడూరు రాజయ్య నిర్వహించారు.



మాట్లాడుతున్న రాష్ట్ర అధికార భాష సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర అధికార భాష సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి

# పల్లె పల్లె లింగాయతులు కదలాలి..

**పది లక్షల వీరశైవ లింగాయత్ మహార్యాలీతో హైదరాబాద్ నిండాలి**

**పల్లె పల్లె సన్నాహక సభలో గురువు మహాశంభు లింగ మహాస్వాముల వారి పిలుపు**

**కోటిదొడ్డి, మే 28 ప్రభాతవార్త :** హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే వీరశైవ లింగాయత్ మహార్యాలీకి సంసిద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా కెటిదొడ్డి మండల పరిధిలోని పాతపాలెం, గంగంపల్లి, ఈర్లబండ, గువ్వలదిన్నె, నందిన్నె, కుచినెర్ల, చింతకుంటలో ఏర్పాటు చేసిన సందర్భంగా గురుశంభులింగ మహాస్వాములవారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా పల్లె పల్లెలు పట్టణాలు పెద్ద ఎత్తున జూన్ 4వ తేదీన హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే వీరశైవ లింగాయత్ మహా ర్యాలీకి తరలి రావాలని పిలుపునిస్తూ మహాత్మా బసవేశ్వరుడు 12వ శతాబ్దంలో అంటరానితనానికి వ్యతిరేకంగా కుల,మత రహిత సామ్రాజ్యానికి లింగభేదం లేకుండా స్త్రీకి సమాన హక్కులను సబ్బండ వర్గాల అభివృద్ధి దేశానికి, ప్రపంచానికి క్షేమమని ఆనాడే బసవేశ్వరుడు అనాననదని ఆ మహాత్మా బసవేశ్వరుని మార్గము నేటి ప్రపంచానికి ఆదర్శమని అన్నారు. బసవేశ్వరుని మార్గంలో నడుస్తున్న వీరశైవ లింగాయతులు తమ ఉనికి కాపాడుకోవడానికి వీరశైవ లింగాయతులు తమ ఉనికి కాపాడుకోవడానికి వీరశైవ లింగాయత్ ఆర్థిక,సామాజిక, రాజకీయ చైతన్య సమాన హక్కులకు ఓబిసి సాధనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేం దుకు బసవేశ్వరుని విగ్రహాలు ప్రధాన కూడల్లో నెలకొల్పుటకు బసవ భవనాలు ప్రభుత్వం నిర్మించుటకు పాఠ్యపుస్తకాల్లో బసవేశ్వరుని చరిత్ర వచన సాహిత్యం పొందుపరిచి భవిష్యత్ తరాలకు అందించుట కొరకు వీరశైవ లింగాయత్ మహార్యాలీ తోడ్పాటు అందించాలని అందుకు మనమందరం కలిసి ఈకార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎల్‌పి రాష్ట్ర కార్యదర్శి బీజాపూర్ ఆనంద్, వీఎల్‌పి జిల్లా అధ్యక్షుడు సంఘం సురేష్, జిల్లా కార్యదర్శి ఆకుల బసవేశ్వర్, యువజన నాయకులు నాగేష్, అమ్రేష్, రమేష్, వీరేష్, తిరుమలేష్, వీరభద్రప్ప,సూరి, వీరేష్, నాగశివుడు, జగదీష్, మహేష్, శివరాజప్పగౌడ్, కుచినెర్ల సిద్ధయ్యస్వామి, ఈశ్వరయ్య స్వామి, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గురువు మహాశంభు లింగ మహాస్వామి

## సీఎం కప్ క్రీడలకు రెఫరీగా ఎంపికైన మండల పీఈటి రూప

**మక్తల్, మే 28 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా సంబరాలలో భాగంగా ఈనెల 29,30 తేదీలో రాష్ట్రంలోని 33 జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియం, జింఖానా గ్రౌండ్, ఎల్బీ స్టేడియం, సరూర్‌నగర్ స్టేడియంలలో వివిధ క్రీడలను మహిళలకు, పురుషులకు నిర్వహించనుంది. ఈ క్రీడలకు రాష్ట్రంలోని నలుమూలల నుండి క్రీడలలో ప్రావీణ్యం గల ఎన్ఐఎస్ కోచ్‌లను ఎంపిక చేసింది. దీంట్లో భాగంగా మక్తల్ మండలం జడ్పీహెచ్ఎస్ కర్ని పాఠశాల, ఎన్ఐఎస్ ఖోఖో,పిఇటీ బి.రూపను తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి ద్వారా అఫిషియల్‌గా, రాష్ట్రస్థాయి సీఎం కప్ ఖోఖో క్రీడలను సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలను ఆడించుటకు రెఫరీగా ఎంపిక కాబడి, సీఎం కప్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలను ఆడించేదుకు వెళ్తున్నట్లు ఆమె విలేఖరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ ఖోఖో క్రీడలకు రెఫ్రీగా ఎంపికైన పీఈటి బి. రూపను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, జిల్లా డివైఎస్ఓ కృష్ణమాచారి, జిల్లా క్రీడా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు విలియం, బి. గోపాలం, పి. నరసింహగౌడ్, తాన్‌సింగ్, సత్యాంజనేయులు, అమ్రేష్, కర్ని గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, పాఠశాల హెచ్ఎం విద్యా కమిటి, ఉపాధ్యాయ బృందం క్రీడాకారులు అభినందించారు.


బి. రూప, పీఈటి, ఎన్ఐఎస్ ఖోఖో రాష్ట్రస్థాయి కోచ్


ట్రోఫీతో ఎస్.రమేష్‌కుమార్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ క్రీడాకారుడు

## సొంతింటి నిర్మాణానికి రూ.3లక్షలు సాయం అందించాలి

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు**

**వీపనగండ్ల,మే28,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గోవర్ధనగిరి గ్రామంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. గోవర్ధనగిరి గ్రామంలో ఇల్లు లేని పేదలు, పాత ఇల్లు కూలిపోయి వాటిని పునర్నిర్మాణం చేసుకున్న పేదలు, గుడిసెల్లో నివాసం ఉండి సొంతంగా ఇల్లు నిర్మించుకున్న పేదలు వారికి రాష్ట్ర ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వస్తే ఇల్లు నిర్మిస్తామని వాగ్దానం చేశారని, కానీ ఇప్పటి వరకు ఎలాంటి ఆర్థిక సహాయం చేయలేదని, ఇల్లు నిర్మించుకున్న 58 మంది పేదలు అప్పులు చేసి సొంత ఇల్లు నిర్మించుకున్నారని తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఎమ్మెల్యే సహకారంతో ప్రతి ఒక్కరికి మూడు లక్షలు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే సొంత ఇల్లు నిర్మించుకున్న వారికి త్వరలోనే ఆర్థిక సహాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, గ్రామ అధ్యక్షుడు మహబూబ్ పాషా, మండల కార్యదర్శి వెంకటస్వామి, పరమేష్ పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయుల్చు

## సిసి డ్రైన్ పనులను ప్రారంభించిన ఛైర్‌పర్సన్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 28 ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు బంగారు మైసమ్మ దేవాలయం ముందు రూ. 6 లక్షల మున్సిపల్ నిధులతో సిసి డ్రైన్ పనులను ఛైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి రవిందర్ ప్రారంభించారు. ముందుగా బంగారు మైసమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిసి డ్రైన్ పనులను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా డ్రైనేజీ పనులను వందశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రఘురాంగౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రఘుపతిరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దోరేపల్లి రవిందర్, పాలాది రాంమోహన్, వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణయ్య, ఇమ్మడి యాదయ్య, రాజుచారి, ఆంజనేయులు, మహేందర్, మాల్యాద్రి, నారాయణస్వామి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


సిసి డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి

## ప్రగాఢ సానుభూతి తెలిపిన నాయకులు వీరుబాబు



**గద్వాల ప్రతినిధి, మే 28 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాముడు అక్క రాయిచూర్ రెడ్డమ్మ అకాల మరణం చెందారు. విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంత్యక్రియల ఖర్చు నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. వీరితో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చినిపల్లి ప్రసాద్, వీరేష్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శ్రీకాంత్, కార్యకర్తలు, యూత్ సభ్యులు ఉన్నారు.

## వర్ధన్నపల్లి తండా రోడ్డు ఏర్పాటుకు కృషి



**కోయిల్‌కొండ, మే 28 ప్రభాతవార్త :** మండలంలోని ఉమ్మడి మల్కాపూర్ గ్రామ పంచాయతీలో గల వర్ధన్నపల్లి గిరిజన తండాకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందంరెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని తండావాసులు గణేష్‌నాయక్ తెలిపారు. ఆదివారం మల్కాపూర్ గ్రామానికి వచ్చిన నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డిని వర్ధనపల్లి గిరిజన నేత గణేష్ నాయక్ ఆధ్వర్యంలో తండావాసులు ఎమ్మెల్యేను కలిసి పూలమాల, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగావారు ఎమ్మెల్యేలతో మాట్లాడుతూ మా గిరిజన తండాకు వెళ్లాలంటే రోడ్డుమార్గం లేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తండావాసులు తెలిపారు. తండాలో ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని ఎమ్మెల్యేకు వివరించడంతో సానుకూలంగా స్పందించి రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగిందని తండా పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో బోడోని గుట్టతండా రాజునాయక్, బోడోని గుట్టరాజునాయక్, సోమ్లానాయక్, తండా సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, తండా గిరిజనులు పాల్గొన్నారు.

## 1997,98 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఉట్కూర్, మే 28 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ కళాశాల దగ్గర జడ్పీటిసి అశోక్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విశ్రాంత ఉపాధ్యాయులు నింగిరెడ్డి, గోవిందప్ప, శంకరయ్య, వెంకట్‌రాములు, రామ్మోహన్‌రావు, సావిత్రమ్మ, లక్ష్మారెడ్డిలను సన్మానించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడారు. గురువులు నేర్పిన విద్య వినయంతో నేటి సమాజంలో తమవంతు కృషి చేస్తామని విద్యార్థులు అన్నారు. గత కరోనా టైంలో ఉద్యోగరిత్యా డ్యూటీ చేసేవారికి తమ బ్యాచ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక కార్యక్రమాలు చేపట్టి నేటి తరానికి ఆదర్శంగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు నరసింహరాజు, భానుచందర్, నరసింహ, వెంకట్‌రాములు, బాలచందర్‌రెడ్డి, శ్రీకాంత్, ప్రదీప్, రోషనప్ప,రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

## గండీడ్ పిపిఎల్ 7 టోర్నమెంట్‌కు విరాళం



**గండీడ్,మే28 ప్రభాతవార్త:**మండలపరిధిలోని పెద్దవార్వాల్ గ్రామంలో నిర్వహిస్తున్న పెద్దవార్వాల్ ప్రీమియర్ లీగ్ 7 క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో ఆదివారం వైఎస్ఆర్‌సిపి పరిగి నియోజకవర్గ ఇంఛార్జి గౌస్‌పాషా రూ. 50 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో మండల వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు వెంకటేష్‌గౌడ్, మొగులయ్య, గ్రామ ముదిరాజ్ సంఘం డైరెక్టర్ బాబు, పిపిఎల్ అధ్యక్షులు ప్రశాంత్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# విగ్రహం జోలికొస్తే తుపాకీతో కాల్చి చంపేస్తా ..!

**- నాలుగు నెలలు ఉండే మంత్రి మెప్పు కోసం పోలీసులు పని చేయొద్దు**

**- పోలీసులు జర జాగ్రత్త...! - అందరితో మాట్లాడినట్లు నాతో మాట్లాడితే సరిపోదు...!**

**- పోలీసులపై మాజీ మంత్రి చిన్నారెడ్డి ఆగ్రహం**

**వనపర్తి ప్రతినిధి ,మే28,ప్రభాతవార్త:** వనపర్తిలో జరిగే రోడ్ల విస్తరణలో భా గంగా రాజీవ్ చౌక్‌లో ఉండే మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని అక్కడి నుండి పక్కకు తీయాలని చూస్తే తుపాకీతో కాల్చి చంపేస్తానని మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డి వివాదాస్పద వ్యాఖ్యాలు చేశారు. ఆదివారం గాంధీ చౌక్‌లో శనివారం రాత్రి ఒక దర్గాను తొలగించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీ మంత్రి చిన్నారెడ్డి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్



వనపర్తిలో రోడ్డుపై ధర్నా చేస్తున్న మాజీ మంత్రి చిన్నారెడ్డి

చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఇతర కౌన్సిలర్లు చిన్నారెడ్డి దర్నా చేస్తున్న దగ్గరికి వెళ్లి ఆయనతో వాగ్వాదానికి దిగిన సందర్భాన్ని ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యాలు చేశారు. కేవలం నాలుగు నెలలు అధికారంలో ఉండే మంత్రి మెప్పుకోసం పోలీసులు పని చేయొద్దని ఈసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాదని వనపర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోతాడని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్,హైదరాబాద్‌లో రోడ్లవిస్తరణ జరిగినప్పటికీ రోడ్లపై ఉండే దేవాలయాలను , దర్గాలను ఎక్కడ కూడా తొలగించలేదని ఆయన అన్నారు. పోలీసులు తమకి ఇష్టం వచ్చినట్లు అందరితో మాట్లాడినట్లు నా దగ్గర మాట్లాడితే సరిపోదని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని రాత్రికి రాత్రే తొలగించాలని చూస్తే తుపాకీతో కాల్చి చంపేస్తానని ఆయన హెచ్చరించారు.

# తాగునీటి కోసం తండ్లాట..

**మిషన్ భగీరథ ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు ఎక్కడ..**

**ఏకగ్రీవమైన పాగుంటలో తాగునీటి సమస్య..**

**గద్వాల ప్రతినిధి, మే 28 ప్రభాతవార్త :** మిషన్ భగీరథ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి రక్షిత మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో 43, 791 కోట్ల బడ్జెట్‌తో తెలంగా ణ ప్రభుత్వం ఈ మిషన్ భగీరథను ప్రారంభించింది. ఈ పథకాన్ని 2016 ఆగస్టు ఆరవ తేదీన గజ్వేల్ నియోజ కవర్గం కోమటిబండ గ్రామం లో ప్రధాని నరెంద్రమోడీ ముఖ్యమంత్రి కె.



చంద్రశేఖం్‌రావు కలిసి ప్రారంభించారు. ఇంతటి కార్యక్రమం మన పాలకుల వల్ల ఈనాటికి ఈ విధంగా జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గంలోని కెటి దొడ్డి, మండలంలో తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్న ఘటన కెటిదొడ్డి మండలంలో నెలకొంది. పూర్తి వివరాల్లోకి వెళితే కెటిదొడ్డి మండలం లోని పాగుంట గ్రామంలో తాగునీరు అందక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అధికారం కోసం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన పాగుంట గ్రామంలో గ్రామ సమస్యలను పరిష్కరించకుండా గ్రామ సర్పంచ్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకు తాగునీటి ఎద్దడి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఇంటింటికి తాగునీరు అందిస్తా మన్న హామీ పాగుంట శూన్యంగా మారింది. దాదాపుగా ఓ కాలనీలో 30నుండి 40 కుటుంబాల వరకు తాగునీరు అందడం లేదు. కావున ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అదుపు తప్పి లోయలోకి దూసుకెళ్లిన కారు...

**-దైవానుగ్రహమే ప్రాణాలను కాపాడింది...**

**అచ్చంపేట, మే 28 ప్రభాతవార్త:** నల్లమల్ల ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ ఉమా మహేశ్వర ఆలయం పరమశివుడి దర్శనార్థం ప్రతి రోజు వేలాది మంది భక్తులు దర్శించుకుంటా రు. ఆదివారం హైదరాబాద్ నగరానికి చెందిన కృష్ణ, చైతన్య, స్వాతి, ఆంజనే యశర్మలు శ్రీశైలం దైవదర్శనం చేసుకొని తిరుగు ప్రయాణంలో ఉమా మహేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చి తిరిగి హైదరాబాద్ వెళ్లే క్రమంలో కా రు అదుపుతప్పి లోయలోకిపడి పోయిం ది. ఉమ మహేశ్వరుడి ఆశీస్సు ల వల్ల ఎ వ్వరికి ఎలాంటి గాయాలు కాకపోవడం తో పెను ప్రమాదం తప్పింది. ఉమ మహేశ్వర దేవస్థాన చైర్మన్ కందూరి సుధాకర్ విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకొని ఆలయ సిబ్బందితో వారిని క్షేమంగా బయటకు తీసి వేరే వాహనం ఏర్పాటు చేసి ఉమ మహేశ్వరం నుంచి హైదరాబాద్‌కు తరలించారు.

# ఏకగ్రీవంగా బీఎస్పీ మండల కమిటీ ఎన్నిక..

**శ్రీరంగాపురం,మే28,ప్రభాతవార్త:** బహుజన సమాజ్ పార్టీ మండల కమిటీని శనివారం రాత్రి మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులుగా డి.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా గుడిసె ధరనమ, ప్రధాన కార్యదర్శిగా కె.రాజు వెంకటాపురం, కార్యదర్శిగా దయాకర్ నాగరాల, కోశాధికారి గా జె.రాము కంబాలాపురం లను నియమించారు. ఈ కార్యక్రమానికి బహుజన సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్, వనపర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, శ్రీరంగాపురం ఎంపీటీసీ గూడెం ఎల్లస్వామి లు పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆర్పీ బీసన్న, శ్రీరంగాపురం వార్డు సభ్యులు చంద్రశేఖర్, శ్రీరంగాపురం టౌన్ కన్వీనర్ భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# పెద్దవార్వాల్ ప్రీమియర్ లీగ్ 7 ప్రారంభం..

**గండీడ్,మే 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దవార్వాల్ గ్రామంలో వైఎస్ఆర్‌డిపి పరిగి ఇంఛార్జి ఎండి గౌస్‌పాషా ఆధ్వర్యంలో పెద్దవార్వాల్ ప్రీమియర్ లీగ్ 7 సోమవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు పిపిఎల్ అధ్యక్షులు ప్రశాంత్, ఉపాధ్యక్షులు వెంకటేష్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిపిఎల్ టీం ఆధ్వర్యంలో మరిన్ని క్రీడలు నిర్వహిస్తున్నారు.

# అమడబాకులలో త్రైతసిద్ధాంతం ప్రచారం

**కొత్తకోట,మే28,ప్రభాతవార్త:** మండల పరిధిలోని అమడబాకుల గ్రామంలో త్రైతసిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోదానంద జ్యోతిశ్వరులు అనుగ్రహంతో త్రైతసిద్ధాంత భగవద్గీతపై ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కొత్తకోట ఎస్ఐ మంజునాథ్‌రెడ్డి కి భగవద్గీతను అందించారు. త్రైత సిద్ధాంతం ప్రభోదానంద జ్యోతిశ్వరులు రాసిన సంచలనాత్మక ఆధ్యాత్మిక గ్రంథములు గొప్ప శక్తినిస్తాయని, ఎందరికో కనువిప్పు కలిగిస్తాయని, యదార్థం తెలిపి మనుషులను యోగులుగా తీర్చిదిద్దగలిగాయని వారు ప్రచారం వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట హిందూ జ్ఞానవేదిక అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, బాలకృష్ణ, పురుషోత్తం, జహంగీర్, కృష్ణయ్య, మాసన్న, వేణుగోపాల్, శంకరమ్మ, మంజుల, లయ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం...

**వెల్దండ,మే28 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని 1999-2000 లో జెడ్పీహెచ్‌లో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వవిద్యార్థులు ఒక చోటుకు చేరి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాటి ఉపాధ్యాయులు ఎం.



వెంకట్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, రఘురాములు, శ్రీరాములు, టి.వెంకట్‌రెడ్డి, రమణయ్యలను పూర్వ విద్యార్థులు శాలువాలు తో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు పొందారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు అప్యాయంగా పలుకరించుకొని యోగా క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రవీంద్రాచారి, మట్ట వేణు, శివశంకర్, భీమయ్య, తోట సురేష్, రాజు, శ్రీను, వెంకటేశ్వర్లు, భరత్, వెంకట్, ఫాతిమా, లావణ్య, ఊర్మిళ, స్వప్నతో పాటు తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

**- వీరభద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,మే28,ప్రభాతవార్త:** పానుగల్ మండలం మాందాపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి 9వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల సందర్భంగా బండలాగుడు పోటీలు ముగింపు కార్యక్రమానికి కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై , శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బండలాగుడు ప్రారంభించి, పోటీలలో విజేతలుగా నిలిచిన వృషభ రాజుల యజమానులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ మహార్యాలీని విజయవంతం చేయండి

**ధరూర్, మే 28 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో జూన్ 4న ఆదివారం జరిగే వీరశైవ లింగాయత్ మహార్యాలీ విజయవంతం కొరకు ధరూర్ మండలంలోని మండల కేంద్రం ధరూర్ దోర్నాల మన్నపురం చిన్నచింతరేవుల, పెద్ద చింతరేవుల రేవులపల్లి, ఉప్పేరు, నాగర్‌దొడ్డి, నెట్టెంపాడు, అల్లపాడు గ్రామాల్లో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వీఎల్‌పి రాష్ట్ర కార్యదర్శి బీజాపూర్ ఆనంద్ మాట్లాడుతూ వీరశైవ లింగాయత్ ఐక్యతకు రాజకీయ, ఆర్థిక, సామాజిక చైతన్యం సముచిత స్థానం రాజకీయ పార్టీలు కనువిప్పు కొరకు వీరశైవ లింగాయత్ మహార్యాలీ పల్లె పల్లెను వీరశైవ లింగాయత్ మహార్యాలీ పల్లె పల్లెను వీరశైవ లింగాయత్‌లు తరలివచ్చి జూన్ 4న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ హైదరాబాద్‌లో జరిగే లింగాయత్ మహార్యాలీ విజయవంతం చేయాలని కోరారు. వీఎల్‌పి జిల్లా అధ్యక్షుడు గట్టు సురేష్ మా



వీరశైవ లింగాయత్ ర్యాలీ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

ట్లాడుతూ వీరశైవ లింగాయత్ లింగ బలిజలకు నేటికి ఓబిసి రాలేదని దీనివల్ల విద్య, ఉపాధి, ఉద్యోగం కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఓబిసి సాధన కొరకు వీరశైవ లింగాయత్ ఆర్థిక అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే వీరశైవ లింగాయత్ మహార్యాలీ విజయవంతం చేయాల్సి న కర్తవ్యం మనపై ఉందని అందుకు పల్లె పల్లె వీరశైవ లింగాయత్ తరలి రావాలని ఆయన కోరారు. వీఎల్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బసవేశ్వర మాట్లాడుతూ వీరశైవ లింగాయతులు ఆర్థికంగా వెనుకబాటుగా గుర్రై హోటల్స్ చిరు వ్యాపారులుగా రైతు కూలీలుగా నిరుపేదలుగా జీవనం కొనసాగిస్తున్నారని వీరిని ఆర్థికంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆదుకోవాల్సి ఉందని కోరారు. మన జాతిని గుర్తించాలంటే జూన్ 4న జరిగే వీరశైవ లింగాయత్ మహార్యాలీకి మనమందరం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కార్యక్రమంలో ధరూర్ మండల నాయకులు డిఆర్ శ్రీధర్,జగదీష్,సురేష్,రాజశేఖర్, మల్లేష్, గద్వాలపట్టణ యువజనసంఘం అధ్యక్షులు ఆకుల నాగేశ్వర్,కార్యదర్శి బీజాపూర్ వీరేష్, యువజన సంఘ నాయకులు శెట్టి అమరేష్, వన్నవాడ రమేష్, ధరూర్ మంజు, గాజుల తిరుమల్లేష్, వీరభద్రప్ప, యుసూరి బీజాపూర్ నాగశివుడు, నందన్నె వీరేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కందూరులో బీజేపీకి గుడ్‌బై. మంత్రి,ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

**- అభివృద్ధి చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నాం**

**- అడ్డాకుల సగర సంఘం భవన నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరు**

**అడ్డాకుల,మే28,ప్రభాతవార్త:** అడ్డాకుల మండల పరిధిలోని కందూరు గ్రామంలో 40 మంది బీజేపీ కార్యకర్తలు మాజీ సర్పంచ్ కారెడ్డి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీకి గుడ్ బై చెప్పి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం కందూరు స్టేజీ దగ్గర నిర్వహించిన అడ్డాకుల మండల ఆత్మీయ సమ్మేళనంలో వారికి మంత్రి, ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను చూసి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు పేర్కొన్నారు. బీజేపీ వార్డు సభ్యులు మున్నూరు భారతమ్మ, మాజీ సర్పంచ్ కారెడ్డి వెంకట్‌రెడ్డి ఆయన సతీమణి నిర్మలమ్మ , బీజేపీ మండల యువమోర్చా అధ్యక్షుడు మున్నూరు రమేష్, మున్నూరు హరీష్



సగర సంఘం భవన నిర్మాణానికి నిధుల మంజూరు ప్రొసీడింగ్ కాపీని సగర సంఘం నాయకులకు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కుమార్, మున్నూరు దామోదర్, సాంబ శివుడు, పందు,వెంకటేష్, విజయ్, రాకేష్, నారాయణ, రంగం శంకర్, రంగం బాల కురుమయ్య, నవీన్, రమేష్, రితీష్ కుమార్, తదితరులు ఉన్నారు. అనంతరం అడ్డాకుల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న



బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కందూరు బీజేపీ కార్యకర్తలు

సగర సంఘం భవన నిర్మాణానికి మంజూరైన రూ.10 లక్షల ప్రొసీడింగ్ కాపీని సగర సంఘం నాయకులకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగార్జునరెడ్డి తదితరులు అందజేశారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..!

**గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు**

**చిన్నచింతకుంట,మే 28 ప్రభాతవార్త :** గత 20 సంవత్సరాల క్రితం పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకచోటికి చేరి అపూర్వ సమ్మేళనంతో కలుసుకున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992,93 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఒక చోటికి చేరి అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ సందర్బంగా గురువులైన దశరథం, మార్కండేయులు, వెంకటేశ్వర్లు, నాందేవ్ చిలాల్‌లు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి ఉన్నతంగా ఎదిగేందుకు ధృఢ సంకల్పంతో విద్యలో రాణించాలన్నారు. మధ్య తరగతి కుటుంబానికి చెందిన విద్యార్థులు ఆత్మధైర్యంతో ముందుకు సాగుతూ



అపూర్వ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

క్రమశిక్షణతో కూడిన విద్యలో రాణించి తమ కుటుంబాలను ఆర్థింకగా తీసుకొచ్చే బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందని తెలిపారు. విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకుంటార న్నారు. ఆనాడు విద్యాబుద్దులు నేర్పిన విద్యార్థులు మమ్మల్ని గుర్తుంచుకుని సన్మానించడంపై ఉపాధ్యాయులు సంతోషాన్ని వ్యక్తం చేశా రు. అనంతరం విద్యార్థులు ఒకరినొకరు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వేణుగోపాలచారి, అబ్దుల్ రహీం,అడ్డు, అన్సర్, సుధాకర్‌యాదవ్, లక్ష్మికాంత్, రాజు, అశోక్, దేవానంద్,జ్యోతి, భాగ్య, బుషీర బేగం తదితరులు పాల్గొన్నారు.

# పూడికతీత పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం:మున్సిపల్ చైర్మన్ కేశవ్**

**గద్వాల ప్రతినిధి, మే 28 ప్రభాతవార్త :** గద్వాల పట్టణంలోని 27వ వార్డు మున్సిపాలిటీలో ఉన్న చొక్కంబావి, పలు వార్డులలో డ్రైనేజీలు, ప్రధాన మురుగు కాలువలో పేరుకుపోయిన చెత్తా,చెదారం పూడికతీత పనులను మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, కౌన్సిలర్ ఎన్‌బి మురళి ఆదివారం పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులతో దగ్గరుండి మురుగు కాలువలు,బావిని శుభ్రం చేయించారు. వార్డులలో ప్రతి ట్రీ పార్కులో పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలన్నారు.ఈ సందర్బంగా చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు ముందస్తుగా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఇంటి చుట్టు పక్కల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన ఇంటిచుట్టు శుభ్రంగా ఉంటేనే మనం మంచి ఆరోగ్యంగా ఉంటామని ప్రజలకు సూచించారు. ము



పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

రుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించే విధంగా చర్యలు చేపట్టాలని జవాన్లకు చైర్మన్ కేశవ్ ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ నర్సింహ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకట్‌స్వామి, వెంకటేష్, వడ్డెకృష్ణ, చిన్న మున్సిపాలిటీ అధికారులు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ ఇంఛార్జి మన్సూర్, రెహమాన్, రంగన్న, జవాన్లు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

### చిమనగుంటపల్లిలో పెద్దమ్మ గుడి నిర్మాణానికి

# మేఘారెడ్డి రూ.2 లక్షలు విరాళం

**- గ్రామస్థులకు నగదు అందజేసిన ఎంపీపీ కిచ్చారెడ్డి**



పెద్దమ్మ గుడి నిర్మాణానికి విరాళం అందజేస్తున్న వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి

**పెద్దమందడి,మే28,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిమనగుంటపల్లి గ్రామంలో జూన్ నెలలో నిర్వహించనున్న పెద్దమ్మ పండుగ ఉత్సవాలలో భాగంగా నిర్మిస్తున్న పెద్దమ్మ గుడి నిర్మాణానికి పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి రూ.2 లక్షలు నగదు విరాళంగా అందజేశారు. మేఘారెడ్డి స్థానికంగా లేకపోవడంతో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి చిమనగుంటపల్లి గ్రామానికి వెళ్లి గ్రామస్థులకు రూ.2 లక్షల నగదును అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీఎంపీటీసీ వెంకటయ్య యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి,సందీప్‌రెడ్డి, ఉదయ్ కిరణ్, నరేందర్‌రెడ్డి, దామోదర్ రావు,చిన్నయ్యయాదవ్, గువ్వల రాజు, శ్రీహరి, వాకిటి నారాయణ, టీఎంఆర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వీపనగండ్ల,మే28,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని 2001-2022 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02 సం.లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి తమ గురువులను సన్మానించారు. గత స్మృతులను గుర్తు చేసుకుని ఉత్సాహంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.తమ గురువులైనా కృష్ణారెడ్డి, బుచ్చయ్యగౌడ్, ఖాజా మైనోద్దిన్, నారాయణ, సుగుణరెడ్డి, తమ గు రువులను సన్మానించారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ... తమ శిష్యులు ఒక్కొక్కరు ఉన్నతస్థానంలో ఉన్నందుకు మాకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భాస్కం్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు రవీందర్, శరత్, రామకృష్ణ, చెన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతారెడ్డికి ఘన నివాళి

**వనపర్తి టౌన్,మే28,ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర ఆదివారం సురవరం ప్రతారెడ్డి జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వజ్రాల రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాసనసభ్యులుగా , కవిగా , రచయితగా ఈ ప్రాంతానికి సేవలు అందించి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను చాటి చెప్పిన అక్షర సేనాని , బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతారెడ్డి అని ఆయన అన్నారు.

# చిన్నన్నా.... ఓటు బ్యాంకు రాజకీయాలు మానుకో..

**- అభివృద్ధికి సహకరించండి**

**- ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా అయ్యావు, వనపర్తికి ఏం చేశావు?**

**- రోడ్ల విస్తరణను అడ్డుకుంటే రోడ్డు ప్రమాదాలలో మృతిచెందిన మృతుల ఉసురు పోసుకుంటావు**

**- మాజీ మంత్రి చిన్నారెడ్డితో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ వాగ్వివాదం**

**వనపర్తి ప్రతినిధి,మే28,ప్రభాతవార్త:** చిన్నన్నా ఓటు బ్యాంకు రాజకీయాలు మానుకొని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు సహకరించాలని వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్,వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ లు మాజీ మంత్రి చిన్నారెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం గాంధీ చౌక్ లో రోడ్ల విస్తరణకు సంబంధించి రాద్ధాంతం చేస్తు మాజీ మంత్రి చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహించడంతో కొంత సేపు ట్రాఫిక్ స్థంభించింది. చిన్నారెడ్డి ధర్నా చేస్తున్న దగ్గరికి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అక్కడికి వెళ్లి మాజీ మంత్రితో వాగ్వాదానికి దిగారు. 30 సంవత్సరాల పాటు జిల్లా ప్రజలు ఎదురు చూస్తున్న రోడ్ల విస్తరణ మంత్రి ఆధ్వర్యంలో దిగ్విజయంగా కొనసాగుతుంటే రోడ్ల విస్తరణను అడ్డుకునేందుకు ధర్నా చేయడం, రోడ్లపై బైఠాయించడం చిన్నారెడ్డి స్థాయికి తగదని, ఐదు పర్యాయాలు వనపర్తికి ఎమ్మెల్యేగా పని చేసిన మీరు రోడ్ల విస్తరణ ఎందుకు చేపట్టలేదని చిన్నారెడ్డిని ప్రశ్నించారు. రోడ్ల విస్తరణను అడ్డుకుంటే వనపర్తి పట్టణంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతుల ఉసురు పోసుకుంటావని వారు మంత్రితో అసహనం వ్యక్తం చేశారు. దాదాపు వనపర్తిలో రోడ్లు ఇరుకుగా ఉండడం వల్ల కొన్ని వందల మంది చనిపోవడంతో పాటు వేల మంది క్షతగాత్రులయ్యారని వారు నిలదీశారు. వనపర్తి అభివృద్ధికి కలిసి రాకపోతే ప్రజలు సహించరని అందుకే గత పాలకుల నిర్లక్ష్యం పట్ల 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో



చిన్నారెడ్డితో వాగ్వాదం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నిరంజన్‌రెడ్డికి 52వేల మెజార్టీ కట్టబెట్టారని వారు గుర్తు చేశారు.